క్లుప్తంగా

మర్యాదపూర్వక భేటీ



చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డితో ఆదిరెడ్డి

ఇచ్ఛాపురం: రాష్ట్ర ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు తాడి ఆదిరెడ్డి తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. ఈ సందర్భంగా గ్రామస్థాయిలో పార్టీ స్థితిగతులను వివరించారు.

పూండిలో క్విజ్ పోటీలు



క్విజ్ పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

వజ్రపుకొత్తూరు: మండలంలోని పూండిలో యువతరం సేవా సమితి తృతీయ వార్షికోత్సవం సందర్భంగా శనివారం జిల్లాస్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానంలో పూండి వివేకానంద విద్యాసంస్థలు నిలిచాయి. తృతీయ స్థానాన్ని సాయి శిరీష్ స్కూల్ చినబడాం, నాలుగో స్థానాన్ని హుకుంపేట పాఠశాలలు కైవసం చేసుకున్నట్లు సేవా సంస్థ అధ్యక్షుడు చింత మురళి తెలిపారు. అలాగే చిత్ర లేఖనం, చెస్ పోటీలు నిర్వహించి విజేతలను ప్రకటించారు.

కబడ్డీ క్రీడాకారునికి అభినందన



చరణ్‌ను అభినందిస్తున్న దృశ్యం

మందస: మండలంలోని హరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కరగాన చరణ్ ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో జిల్లా తరుపున సత్తాచాటాడు. దీంతో చరణ్‌ను పాఠశాలలో హరిపురం సర్పంచ్ జగన్నాథపురం పురుషోత్తం ఆధ్వర్యంలో శనివారం సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నగిరి తారకేశ్వరరావు, స్కూల్ కమిటీ చైర్మన్ వారణాసి కళ, పీడీ సవర రామారావు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఏఎస్‌ఐ మృతి



భాస్కరరావు (ఫైల్)

కవిటి: స్థానిక పోలీసుస్టేషన్‌లో అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న డి.భాస్కరరావు శుక్రవారం రాత్రి గుండెపోటుతో మరణించారు. ఇచ్ఛాపురంలోని తన నివాసంలో రాత్రి 9.30 గంటలకు గుండెపోటు రాగా, వైద్యుల వద్దకు తీసుకెళ్లేలోపు మృతి చెందినట్లు ఎస్‌ఐ కె.రాము తెలిపారు. భాస్కరరావు మృతిపై సీఐ ఈశ్వరచంద్రప్రసాద్, కవిటి ఎస్‌ఐ రాము సంతాపం వ్యక్తం చేశారు.

అత్యుత్తమ ఫలితాలు సాధించాలి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: రానున్న పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించాలని జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ ఆకాంక్షించారు. మండలంలోని ఈదుపురం ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు ఒత్తిడికి గురవ్వకుండా పరీక్షలు రాయాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, ఎంపీటీసీ నర్తు శాంతి, హెచ్‌ఎం సదాశివుని రాధాకృష్ణన్, పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు సీరపు నరసింహమూర్తి పాల్గొన్నారు.

ఉచిత ప్రవేశాలకు దరఖాస్తులు

టెక్కలి: ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇన్‌చార్జి ఎంఈవో డి.నాగభూషణరావు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లను పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన పిల్లలకు అందజేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. 2023–24 సంవత్సరానికి ఒకటో తరగతి ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా ఏప్రిల్ 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు మండల విద్యాశాఖ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

రక్తదాన శిబిరం నేడు

వజ్రపుకొత్తూరు: యువతరం సేవా సమితి తృతీయ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు సేవా సంస్థ అధ్యక్షుడు చింత మురళి శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పూండిలోని సాయి వినీత్ విద్యా సంస్థల ప్రాంగణంలో రక్తదాన శిబిరంతో పాటు శ్రీకాకుళం మెడికవర్ ఆస్పత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం సైతం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.



వజ్రపుకొత్తూరు: పూండిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



కవిటి: శిలగాంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం



ఇచ్ఛాపురం: ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ రాజలక్ష్మి తదితరులు



మందస: నర్సింగపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

అతివకు 'ఆసరా'



నందిగాం: సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం



సోంపేట: కార్యక్రమాన్ని వీక్షిస్తున్న ఎంపీపీ దాస్ తదితరులు



టెక్కలి: ఆసరా సంబరాల్లో పాల్గొన్న మహిళలు

- మూడో విడత వైఎస్సార్ ఆసరా నిధులు మంజూరు
- ప్రారంభించిన సీఎం వైఎస్ జగన్
- హర్షం వ్యక్తం చేస్తున్న మహిళలు

నందిగాం: మహిళలను మహరాణులుగా భావిస్తూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి అన్నారు. శనివారం వైఎస్సార్ ఆసరా మూడో విడత నిధులు జమ చేసిన సందర్భంగా స్థానిక రైతు భరోసా కేంద్రం వద్ద డ్వాక్రా మహిళలు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వెలుగు ఏపీఎం శ్రీనివాసబాబా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో హెచ్‌వీ రమణమూర్తి, జగనన్న సచివాలయ కన్వీనర్ల చైర్మన్ జద్యాడ జయరాం, అంబోడి విష్ణు తదితరులు పాల్గొన్నారు. అలాగే హరిదాసుపురంలో సర్పంచ్ కణితి ధనలక్ష్మి ఆధ్వర్యంలో, దేవళభద్రలో వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు చింతాడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

మందస: మండలంలోని 1,577 స్వయంశక్తి సంఘాలకు రూ.9.16 కోట్ల వైఎస్సార్ ఆసరా నిధులను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం జమ చేశారు. రైతు భరోసా కేంద్రాల్లో వైఎస్సార్ ఆసరా లైవ్ ప్రోగ్రాం కార్యక్రమాలను సెర్ప్ ఏపీఎం గొడబ ప్రసాదరావు నిర్వహించారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ కృష్ణ, వీవోఏ పుష్ప, వీవో అధ్యక్షురాలు భారతి తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి: పట్టణంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు వైఎస్సార్ ఆసరా సంబరాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ అట్ల సరోజనమ్మ, సర్పంచ్ గొండేల సుజాత, వార్డు సభ్యులు గురివినాయుడు, లోకేశ్వరరావు, ఏపీఎం జి.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

కంచిలి: వైఎస్సార్ ఆసరాతో మహిళలకు ఆర్థిక భరోసా లభిస్తోందని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షిలు అన్నారు. మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో ఏపీఎం పి.ఉమారాణి అధ్యక్షతన నిర్వహించిన వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, ఆర్‌బీకే అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, మండల వైఎస్సార్‌సీపీ నేత ఇప్పిలి కృష్ణారావు పాల్గొన్నారు.



కోటబొమ్మాళి: ఆసరా కార్యక్రమాన్ని వీక్షిస్తున్న మహిళలు

పలాస: వైఎస్సార్ ఆసరా పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం బి.మల్లేశ్వరరావు సూచించారు. స్థానిక స్త్రీనిధి కార్యాలయం వద్ద వైఎస్సార్ ఆసరా సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏరియా కో–ఆర్డినేటర్ కె.మోహనరావు, సీసీలు వెంకటరావు, నాగమ్మ, రేణుకమ్మ తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: మండలంలోని కొత్తపల్లి, కోటబొమ్మాళి ఆర్‌బీకేల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆసరా మూడో విడత కార్యక్రమాన్ని టీవీల్లో వీక్షించారు. కార్యక్రమంలో ఏపీఎం రాము, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరమణారావు, సర్పంచ్ కాల్ల సంజీవరావు, సీసీ బిర్లంగి రామకృష్ణ, కొత్తమ్మతల్లి కమిటీ చైర్మన్ బోయిన కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: వైఎస్సార్ ఆసరాతో మహిళలకు ఆర్థిక స్వావలంబన కలుగుతోందని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 10 సచివాలయాల్లో వైఎస్సార్ ఆసరా మూడో విడత నిధులు విడుదల కార్యక్రమాన్ని టీవీల ద్వారా ప్రదర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి, ప్రచార విభాగ జిల్లా అధ్యక్షుడు తాడి ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: మహిళల ఆర్థిక పురోగతికి ఆసరా పథకం ఎంతగానో దోహదపడుతుందని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. మండలంలోని టి.బరంపురం పంచాయతీలో మూడో విడత ఆసరా కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీ రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ డి.లోకేశ్వరరావురెడ్డి పాల్గొన్నారు. అలాగే ఈదుపురం, కొళిగాం, లొద్దపుట్టి గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో జెడ్పీటీసీ యు.నారాయణమ్మ, సర్పంచ్ కారంగి త్రినాథ్‌రెడ్డి, దుక్క ధనలక్ష్మి, ఎంపీటీసీ పిట్ట హేమలత, వెలుగు ఏపీఎం ఎస్.ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

కవిటి: మహిళల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్ అన్నారు. ఆసరా పథకం మూడో విడత కార్యక్రమాన్ని శిలగాంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీఎం కె.గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

సోంపేట: రాష్ట్ర ప్రభుత్వం మహిళాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. మండల కేంద్రంలో మూడో విడత వైఎస్సార్ ఆసరా కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ, సర్పంచ్ నగిరి ప్రభావతి, ఎంపీటీసీ పాడుగు కామేష్, బి.ధర్మ, మల్లా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: మండలంలో వైఎస్సార్ ఆసరా ద్వారా 1,638 మంది మహిళలకు రూ.12.81 కోట్ల లబ్ధి చేకూరిందని ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి అన్నారు. పూండి– గోవిందపురం, మంచినీళ్లపేట, వజ్రపుకొత్తూరుతో పాటు 37 పంచాయతీల్లో ఆసరా సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీఎం జాంబవతి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జల్లు ఉషారాణి, వైస్ ఎంపీపీ వంక రాజు తదితరులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధి 19వ వార్డు సూదికొండ సచివాలయంలో వైఎస్సార్ ఆసరా కార్యక్రమం నిర్వహించారు. వార్డు పరిధిలో డ్వాక్రా మహిళలకు రూ.68.30 లక్షల లబ్ధి చేకూరినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శిష్టు బృందావతి, టౌన్ సచివాలయాల కన్వీనర్ బడగల బల్లయ్య, మున్సిపల్ కో–ఆప్షన్ మెంబర్ బమ్మిడి సంతోష్, 19వ వార్డు ఇన్‌చార్జి గోపి, మెప్మా టీఎంసీ బోర భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



కాశీబుగ్గ: మహిళలతో మాట్లాడుతున్న కౌన్సిలర్ బృందావతి



పలాస: మాట్లాడుతున్న ఏపీఎం మల్లేశ్వరరావు



కంచిలి: ఆర్‌బీకేలో ఆసరా కార్యక్రమాన్ని వీక్షిస్తున్న దృశ్యం



ఇచ్ఛాపురం రూరల్: సీఎం ప్రసంగాన్ని వీక్షిస్తున్న మహిళలు

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



వజ్రపుకొత్తూరు: అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



నందిగాం: మాట్లాడుతున్న సూపర్‌వైజర్ లత

కాశీబుగ్గ: పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఇన్‌చార్జి సూపర్‌వైజర్ సీహెచ్ దానమ్మ అన్నారు. పలాస మండలంలోని చిన్న నీలావతి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడా కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాగులు, జొన్నలు, ఆకుకూరలు, గుడ్లు, బెల్లం పోషకాలు తినడం వలన రక్తహీనత తలెత్తదన్నారు. కార్యక్రమంలో గిరిజా, విజయ, లలిత, సర్పంచ్ పద్మావతి, హెచ్‌ఎం ఎస్.చిన్నారావు, సీఆర్పీ ఉర్నాన అప్పలరాజు, రవికుమార్, అమరావతి తదితరులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: ఆరోగ్యవంతమైన జీవనానికి చిరుధాన్యాలు ఎంతో అవసరమని పాతటెక్కలి సర్పంచ్ టి.సుశీల అన్నారు. గ్రామంలో వెలుగు జీడి ఉత్పత్తిదారుల సంస్థ, ది యంగ్ స్టార్ హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్, ఉద్దానం అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు బాలక శ్రీను, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జల్లు ఉషారాణి, వీవో అధ్యక్షురాలు హేమలత, సీసీ ధనలక్ష్మీ, సేవా సంఘం సభ్యులు డి.ప్రకాష్, తామాడ లక్ష్మణరావు, ఎం.మహేష్, సీహెచ్ మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

నందిగాం: చిరుధాన్యాలతో శరీరానికి అదనపు పోషకాలు అందుతాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లత అన్నారు. మండలంలోని కవిటి అగ్రహారంలో పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రంలో చిరుధాన్యాల వలన కలిగే లాభాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త టి.రమణమ్మ, ఎన్.జయసుధ, నీలవేణి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవాలని వెలుగు ఏపీఎం సనపల ప్రసాదరావు అన్నారు. మండలంలోని లొద్దపుట్టిలో పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



ఇచ్ఛాపురం రూరల్: లొద్దపుట్టిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



కాశీబుగ్గ: కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

సుందరంగా జంట పట్టణాలు



సమావేశం జరుగుతున్న దృశ్యం

- వార్షిక బడ్జెట్ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ గిరిబాబు
- రెవెన్యూ రాబడిపై వైఎస్సార్‌సీపీ, టీడీపీ కౌన్సిలర్ల వాగ్వాదం

కాశీబుగ్గ: కేటీ రోడ్డు విస్తరణతో పలాస–కాశీబుగ్గ జంట పట్టణాలు సుందరంగా రూపుదిద్దుకుంటాయని మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు అన్నారు. స్థానిక మున్సిపల్ సర్వసభ్య సమావేశ మందిరంలో వార్షిక బడ్జెట్ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరం కలిసి పనిచేస్తే ఏడాదికి మున్సిపాలిటీకి రూ.10 కోట్ల ఆదాయం వస్తుందన్నారు. రూ.10 కోట్ల రాబడిపై టీడీపీ కౌన్సిలర్ వజ్జ బాబూరావు బూటకపు బడ్జెట్ అని అనడంతో వైఎస్సార్‌సీపీ, టీడీపీ కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం జరిగింది. నివాసయోగ్యమైన ప్రాంతాల్లో ఆవాసానికి అనుమతులు ఇస్తే మున్సిపాలిటీకి ఆదాయం చేకూరుతుందని 14వ వార్డు కౌన్సిలర్ సనపల సింహాచలం సూచించారు. రూ.90 లక్షలతో 20వ వార్డులో సీసీ రోడ్లు మంజూరు చేయడంపై కో–ఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. 9వ వార్డు కౌన్సిలర్ గుజ్జు జోగారావు మాట్లాడుతూ రానున్న వేసవిలో అన్ని వార్డులకు తాగునీరు అందించాలని కోరారు.

వైస్ చైర్మన్ మీసాల సురేష్‌బాబు మాట్లాడుతూ రైల్వేవంతెన పూర్తయ్యి, కేటీ రోడ్డు అందుబాటులోకి వస్తే జంట పట్టణాలు సుందరంగా కనిపిస్తాయన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బోర కృష్ణారావు, కౌన్సిలర్లు బెల్లాల శ్రీనివాసరావు, శిష్టు బృందావతి, పోతనపల్లి ఉమా, దున్న నిర్మల, కో–ఆప్షన్ సభ్యులు రోణంకి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అయితే పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీలో అధికారులు, నాయకులకు మధ్య సమన్వయం లేకపోవడంతో బడ్జెట్ తప్పులతడకగా ఉండి సమావేశం గందరగోళంగా మారింది.

'నవధాన్యాల సాగుకు సిద్ధమవ్వాలి'



నవధాన్యాల సాగుపై శిక్షణ ఇస్తున్న సిబ్బంది

కంచిలి: వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు నవధాన్యాల సాగుకు సిద్ధమవ్వాలని ప్రకృతి వ్యవసాయ విధానం మాస్టర్ ట్రైనర్ సత్యనారాయణ, సబ్ డివిజన్ యాంకర్ యశోదలు పేర్కొన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో కంచిలి యూనిట్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఖరీఫ్ సాగుకు ముందే వేసవి దుక్కుల్లో నవధాన్యాలు సాగుచేసి, పచ్చిరొట్ట ఎరువుగా వినియోగించాలని సూచించారు. నవధాన్యాల వలన భూమిలో కర్బనం పెరిగి నేల సారవంతమవుతుందన్నారు. కార్యక్రమంలో మండల యాంకర్ కుమారి, శివనందం, లోహిదాస్, తులసయ్య, ఐసీఆర్‌పీలు సుహాసిని, స్వాతి, రేవతి, శ్రీదేవి, ఐబీ వాలంటీర్లు , ప్రకృతి వ్యవసాయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'అగ్నికుల క్షత్రియుల అభివృద్ధికి కృషి'



నర్తు రామారావును అభినందిస్తున్న అగ్నికుల క్షత్రియ సంఘం నేతలు

కవిటి: అగ్నికుల క్షత్రియ సంఘం అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. మండలంలో కొత్తపుట్టుగలోని తన నివాసంలో జిల్లా అగ్నికుల క్షత్రియ సంఘం నేతలు మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గౌరకల వసంతస్వామి, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ జుత్తు నీలకంఠం, జిల్లా ప్రధాన కార్యదర్శి పులకల శ్రీరాములు, పాతిన వెంకటరావు, కీలు శేఖర్, ఆర్.గణపతి, టి.ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లా గ్రామ వలంటీర్ల సంఘం అధ్యక్షుడు మద్దిలి కాళిదాసు రామారావును కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కంచిలి: మండలంలోని గ్రామ సచివాలయాల సిబ్బంది ఎమ్మెల్సీ నర్తు రామారావును శనివారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.

వేలంపాట వాయిదా

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీలోని వీధి గుత్తలు, దినవారి బజారు వేలంపాటను అధికారులు వాయిదా వేశారు. శనివారం నిర్వహించిన వేలంపాటలో సర్కారు పాట రూ.16 లక్షలు కాగా, గతేడాది వేలంపాట రూ.23 లక్షల కన్నా తక్కువకు వేలంపాట జరగడంతో ఈనెల 27వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు కమిషనర్ ప్రకటించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కె.హరిమోహన్, మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జి.అమరేశ్వరరావు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

కంచిలి: మండలంలోని ఎస్‌ఆర్‌సీపురం గ్రామంలో 14వ ఆర్థిక సంఘం నిధులతో శ్మశానం వద్ద 300 మీటర్లు, గ్రామంలో 700 మీటర్ల సిమెంటు రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ డొక్కరి తులసి శనివారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

విద్యుత్ పొదుపుతో పర్యావరణ పరిరక్షణ



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పలాస: విద్యుత్ పొదుపుతో పర్యావరణాన్ని పరిరక్షించాలని బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎస్వీ రమణరావు అన్నారు. శనివారం ఎర్త్ అవర్‌ను పురస్కరించుకొని పాఠశాలలోని హరిత దళ క్లబ్, జూనియర్ రెడ్‌క్రాస్ క్లబ్‌ల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాత్రి 8.30 నుంచి 9.30 వరకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్లల్లో విద్యుత్ ఉపకరణాలను ఆపివేసి, ఎర్త్ అవర్ పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఎన్జీసీ క్లస్టర్ కో–ఆర్డినేటర్ కొయ్యల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.